# IIT Hyderabad and Apollo Institute of Medical Sciences and Research, Hyderabad collaborate to advance the use of AI tools in medicine and biomedical research

**Hyderabad, 14 October 2026**: The Indian Institute of Technology Hyderabad (IIT Hyderabad) conducted an intensive 10-day academic training on '**AI in Medicine, Drug Development and Biology**' for 15 final-year MBBS students from Apollo Institute of Medical Sciences and Research (AIMSR), Hyderabad, from 23 September to 3 October 2026. The programme introduced students to applications of AI in medicine, drug discovery and development, and healthcare. It aimed to familiarise medical professionals with computational approaches to biomedical research and the potential of AI-driven technologies in clinical practice.

The programme was organised by the research group of Prof. G. Narahari Sastry, a faculty member in the Department of Biotechnology and Dean (Sponsored Research and Consultancy) at IIT Hyderabad. The team from AIMSR Hyderabad was led by Dr. K. Manohar, Dean; Mrs. K. Aparna Reddy, Chief Operating Officer; Dr. Neetha Kundoor, Associate Dean (Academics); and Dr. Patchva Dorababu, Professor of Pharmacology and Research Coordinator.

While medical training equips students with clinical knowledge and practical skills, working with large datasets and developing machine learning models are usually not included in their training. The programme provided MBBS students an opportunity to explore these, giving the students a flavour of how computational tools can be applied to research questions in clinical practice and biomedical research.

Through lectures, demonstrations, mentoring sessions and hands-on projects, the students engaged with topics at the intersection of medicine, computational sciences and engineering. They carried out short exploratory projects using existing open-access datasets across themes such as the early identification of cancer using long-term blood parameters, using antimicrobial resistance profiles to prescribe antibiotics, detecting and classifying diseases using medical images, and predicting metabolic disorders using clinical and demographic factors.

This hands-on experience also highlighted the importance of medical expertise in informing models and evaluating predictions and identified gaps in the availability of open clinical datasets representing the Indian population. Discussions during the program also identified areas where training and collaborative research could be particularly beneficial, including personalized medicine using genomics tools, early detection of non-communicable diseases, accurate diagnosis using medical image analysis, decision-support during critical surgeries, and the use of simulations and virtual reality in surgical training.

Both the institutions look forward to continuing this collaboration in the future, by strengthening foundational training in AI tools for medical students and introducing them to the ongoing themes of biomedical research and innovation at IITH. This would help identify opportunities for collaborative research in areas such as diagnostics, drug development, biological research and patient care, bringing together clinical expertise from medical practitioners and technical expertise from IITH researchers.

**Prof. B S Murty, Director, IIT Hyderabad** said, “Interdisciplinary training and research, along with the use of emerging AI technologies, is very important in addressing today’s complex challenges. At IIT Hyderabad, we actively encourage such collaborations through our academic and training programs. We welcome medical students and practitioners to spend time on campus, take courses and training programmes here, and explore areas of mutual interest where we can work together to advance medicine and health care.”

**Prof. G. Narahari Sastry, Dean (Sponsored Research and Consultancy), IIT Hyderabad** said, “A key component of the programme was a research-oriented project, culminating in a presentation and a three-minute video, enabling students to explore scientific questions, apply analytical thinking and communicate their findings. We hope this experience will encourage students to develop scientific temperament, pursue research-oriented thinking and appreciate the importance of interdisciplinary approaches in medicine.”

**Dr. K. Manohar, Dean, AIMSR, Hyderabad** said, “If clinical examination can be supplemented with technology, the confirmation of disease diagnosis can be strengthened. With the growing burden of non-communicable diseases world wide, if there is a tool which can diagnose diseases like diabetes earlier, based on family history and biological markers, it would be very valuable.”

**Dr. Neetha Kundoor, Associate Dean (Academics), AIMSR, Hyderabad** said, “If our students could gain exposure to ongoing research projects at IIT Hyderabad, whether it is medical devices, clinical models or biochemical pathways, they can also bring in their clinic perspectives to it, which may help the research. These insights can be integrated with ongoing projects, and there may be opportunities for collaboration.”

**About Apollo Institute of Medical Sciences and Research, Hyderabad:**
Established in 2012, Apollo Institute of Medical Sciences and Research (AIMSR), Hyderabad, is a medical education and research institution located at Apollo Health City, Jubilee Hills, Hyderabad. The institution offers undergraduate MBBS and postgraduate MD/MS programmes, with a focus on medical knowledge, clinical competence, ethical practice and patient-centred care. AIMSR combines academic instruction with practical learning through its teaching hospital, diagnostic facilities, research laboratories and clinical departments. Its educational approach includes exposure to primary, community-based and hospital care, supported by faculty mentorship and supervised clinical learning.

The institution’s teaching hospital provides opportunities for students to observe and participate in clinical learning across multiple medical and surgical specialties under the guidance of experienced medical professionals. Its facilities include outpatient services, emergency care, intensive care units, operating theatres, radiology and diagnostic services, supporting clinical education and patient care. As part of the Apollo healthcare ecosystem, AIMSR draws on the wider group's experience in healthcare delivery, medical research and technology-enabled healthcare. Its academic and research environment provides a foundation for interdisciplinary initiatives that connect clinical medicine with emerging fields such as Artificial Intelligence, biomedical research and drug development.

**About IIT Hyderabad:**
IITH, established in 2008, has reached a respectable position in academics, research, technology development, and Startups in a short span of 18 years. In the National Institutional Ranking Framework (NIRF-2025), IITH is ranked 7$^{th}$ among Engineering institutes (crossing a first-generation IIT this year), and is ranked 6$^{th}$ in Innovation, while it has maintained its rank within the top 10 Engineering Institutes ever since NIRF was launched. IITH is ranked 588$^{th}$ in the QS World University Rankings 2027 and 270$^{th}$ in the QS Asian University Rankings 2026 (123$^{rd}$

globally in citations per faculty). IITH has recorded a major leap in the QS World University Rankings by Subject 2026, entering the global Top 400 in Engineering & Technology with a rank of 395, marking a sharp improvement from the 501–550 band in 2025. Among Stanford/Elsevier Global Top 2% Scientists of 2026, 17 and 23 faculty members of IITH are listed in the career-based and single year-based lists, respectively. IITH has been striving for excellence with its vision of "Inventing & Innovating in Technology for Humanity," guided by its newly adopted Sanskrit Motto, "**नवोन्मेषेण देशनिर्माणम्**" (Nation Building through Innovation).

With 355+ full-time Faculty, 350+ non-teaching Staff and 6110+ Students (PG + PhD students accounting for about 60%), IITH has a strong research focus with 5980+ R&D Projects worth of Rs. 1880+ Cr (Rs. 245+ Cr funding in 2025-26), 14,340+ Publications, 2,95,540+ Citations, 167 h-index, 850+ Patents, 450+ granted patents (250 Patents in 2025, i.e., almost a patent on every working day in 2025), and 300+ Start-ups (that have generated 1100+ jobs with a revenue of Rs. 1500+ Cr).

The thrust areas of research at IITH are: Next-Generation Telecommunications, Autonomous Navigation, Robotics & Intelligent systems, Semiconductors & Devices, Additive Manufacturing, Advanced Materials & Critical Minerals, Materials characterisation, Catalysis, Healthcare, Energy, Sustainability, Climate Change, Smart Mobility, EV technology, Quantum technologies, Nuclear Energy, Computational Engineering, Design, AR/VR, Waste management, and Rural development.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit *https://www.iith.ac.in/* || You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**

**వైద్యరంగం, బయోమెడికల్ పరిశోధనలో AI టూల్స్ వినియోగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఐఐటీ హైదరాబాద్, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ మధ్య సహకారం**

హైదరాబాద్, **21 అక్టోబర్ 2026:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (IIT Hyderabad), హైదరాబాద్‌లోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (AIMSR)కు చెందిన చివరి సంవత్సరం MBBS విద్యార్థులు 15 మందికి **'AI in Medicine, Drug Development and Biology'** అనే అంశంపై సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 3, 2026 వరకు 10 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించింది. వైద్యరంగం, ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణలో AI వినియోగాల గురించి విద్యార్థులకు ఈ కార్యక్రమం పరిచయం చేసింది. బయోమెడికల్ పరిశోధనలో కంప్యూటేషనల్ విధానాలు, క్లినికల్ ప్రాక్టీస్‌లో AI ఆధారిత సాంకేతికతల సామర్థ్యంపై వైద్య నిపుణులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్ బయోటెక్నాలజీ విభాగం ఫ్యాకల్టీ సభ్యుడు, డీన్ (Sponsored Research and Consultancy) ప్రొ. జి. నరహరి శాస్త్రి పరిశోధనా బృందం నిర్వహించింది. AIMSR హైదరాబాద్ బృందానికి డీన్ డా. కె. మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీమతి కె. అపర్ణా రెడ్డి, అసోసియేట్ డీన్ (Academics) డా. నీతా కుందూర్, ఫార్మకాలజీ ప్రొఫెసర్, రీసెర్చ్ కోఆర్డినేటర్ డా. పచ్వా దొరబాబు నాయకత్వం వహించారు.

వైద్య విద్యార్థులకు క్లినికల్ పరిజ్ఞానం, ప్రాక్టికల్ నైపుణ్యాలపై శిక్షణ లభిస్తున్నప్పటికీ, పెద్ద మొత్తంలో డేటాను విశ్లేషించడం, Machine Learning మోడళ్లను అభివృద్ధి చేయడం వంటి అంశాలు సాధారణంగా వారి శిక్షణలో భాగంగా ఉండవు. ఈ కార్యక్రమం ద్వారా MBBS విద్యార్థులకు ఈ అంశాలను అన్వేషించే అవకాశం లభించింది. క్లినికల్ ప్రాక్టీస్, బయోమెడికల్ పరిశోధనలోని ప్రశ్నలకు కంప్యూటేషనల్ టూల్స్‌ను ఎలా అన్వయించవచ్చో ప్రాథమిక అవగాహన కల్పించింది.

ఉపన్యాసాలు, ప్రదర్శనలు, మార్గదర్శక సెషన్లు, ప్రాక్టికల్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు వైద్యశాస్త్రం, కంప్యూటేషనల్ సైన్సెస్, ఇంజినీరింగ్ కలిసే అంశాలను అధ్యయనం చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఓపెన్-యాక్సెస్ డేటాసెట్‌లను ఉపయోగించి పలు అన్వేషణాత్మక ప్రాజెక్టులు చేపట్టారు. దీర్ఘకాలిక రక్త పరీక్షల పరామితుల ఆధారంగా క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రొఫైల్స్ ఆధారంగా యాంటీబయాటిక్స్‌ను సూచించడం, మెడికల్ ఇమేజెస్ ద్వారా వ్యాధులను గుర్తించి వర్గీకరించడం, క్లినికల్ మరియు జనాభా సంబంధిత అంశాల ఆధారంగా మెటబాలిక్ వ్యాధులను అంచనా వేయడం వంటి అంశాలపై ఈ ప్రాజెక్టులు దృష్టి సారించాయి.

ఈ ప్రాక్టికల్ అనుభవం ద్వారా మోడళ్లను రూపొందించడంలో, వాటి అంచనాలను మూల్యాంకనం చేయడంలో వైద్య నైపుణ్యం ఎంత ముఖ్యమో స్పష్టమైంది. భారతీయ జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఓపెన్ క్లినికల్ డేటాసెట్‌లు అందుబాటులో ఉండటంలో ఉన్న లోటుపాట్లను కూడా గుర్తించారు. ఈ కార్యక్రమంలో జరిగిన చర్చల ద్వారా శిక్షణ, సంయుక్త పరిశోధనకు ఉపయోగపడే మరికొన్ని రంగాలను గుర్తించారు. వీటిలో జీనోమిక్స్ టూల్స్ ద్వారా వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన వైద్యం (Personalized Medicine), అంటువ్యాధులు కాని వ్యాధులను ముందుగానే గుర్తించడం, మెడికల్ ఇమేజ్ విశ్లేషణ ద్వారా కచ్చితమైన నిర్ధారణ, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో నిర్ణయాలు తీసుకునేందుకు సహాయక వ్యవస్థలు, శస్త్రచికిత్స శిక్షణలో Simulationలు, Virtual Reality వినియోగం ఉన్నాయి.

వైద్య విద్యార్థులకు AI టూల్స్‌పై ప్రాథమిక శిక్షణను బలోపేతం చేయడం, ఐఐటీ హైదరాబాద్‌లో కొనసాగుతున్న బయోమెడికల్ పరిశోధన, ఆవిష్కరణల అంశాలను వారికి పరిచయం చేయడం ద్వారా ఈ సహకారాన్ని భవిష్యత్తులోనూ కొనసాగించాలని రెండు సంస్థలు భావిస్తున్నాయి. దీనివల్ల వ్యాధి నిర్ధారణ, ఔషధాల అభివృద్ధి, జీవశాస్త్ర పరిశోధన, రోగుల సంరక్షణ వంటి రంగాల్లో సంయుక్త పరిశోధనకు అవకాశాలను గుర్తించవచ్చు. ఈ సహకారం ద్వారా వైద్య నిపుణుల క్లినికల్ అనుభవాన్ని, ఐఐటీ హైదరాబాద్ పరిశోధకుల సాంకేతిక నైపుణ్యాన్ని ఒకచోటికి తీసుకురావచ్చు.

ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ. బి. ఎస్. మూర్తి మాట్లాడుతూ,

"నేటి సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో విభిన్న రంగాల మధ్య శిక్షణ, పరిశోధనతో పాటు అభివృద్ధి చెందుతున్న AI సాంకేతికతల వినియోగం ఎంతో ముఖ్యం. ఐఐటీ హైదరాబాద్‌లో మా విద్యా, శిక్షణా కార్యక్రమాల ద్వారా ఇలాంటి సహకారాలను మేము చురుకుగా ప్రోత్సహిస్తాము. వైద్య విద్యార్థులు, వైద్య నిపుణులు మా క్యాంపస్‌లో సమయం గడపడం, ఇక్కడ కోర్సులు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనడం, వైద్యరంగం, ఆరోగ్య

సంరక్షణను ముందుకు తీసుకెళ్లేందుకు కలిసి పనిచేయగల ఉమ్మడి ఆసక్తి ఉన్న రంగాలను అన్వేషించడం మాకు సంతోషంగా ఉంటుంది."

ఐఐటీ హైదరాబాద్ డీన్ **(Sponsored Research and Consultancy)** ప్రొ. జి. నరహరి శాస్త్రి మాట్లాడుతూ,

"ఈ కార్యక్రమంలో పరిశోధన ఆధారిత ప్రాజెక్టు ఒక కీలక భాగంగా నిలిచింది. విద్యార్థులు శాస్త్రీయ ప్రశ్నలను అన్వేషించడం, విశ్లేషణాత్మక ఆలోచనను ఉపయోగించడం, తమ పరిశోధన ఫలితాలను ఇతరులకు వివరించడం వంటి అంశాలకు అవకాశం కల్పిస్తూ, ప్రాజెక్టు ముగింపులో ప్రదర్శనతో పాటు మూడు నిమిషాల వీడియోను రూపొందించారు. ఈ అనుభవం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, పరిశోధన ఆధారిత ఆలోచనను ప్రోత్సహిస్తుందని, వైద్యరంగంలో విభిన్న శాస్త్రవిభాగాల సమన్వయ విధానాల ప్రాముఖ్యతను వారు గుర్తిస్తారని ఆశిస్తున్నాము."

**AIMSR** హైదరాబాద్ డీన్ డా. కె. మనోహర్ మాట్లాడుతూ,

"క్లినికల్ పరీక్షలకు సాంకేతికతను జోడించడం ద్వారా వ్యాధి నిర్ధారణను మరింత కచ్చితంగా నిర్ధారించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా అంటువ్యాధులు కాని వ్యాధుల భారం పెరుగుతున్న నేపథ్యంలో, కుటుంబ చరిత్ర, బయోలాజికల్ మార్కర్ల ఆధారంగా మధుమేహం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించగల సాధనం ఉంటే అది ఎంతో విలువైనదిగా ఉంటుంది."

**AIMSR** హైదరాబాద్ అసోసియేట్ డీన్ **(Academics)** డా. నీతా కుందూర్ మాట్లాడుతూ,

"ఐఐటీ హైదరాబాద్‌లో కొనసాగుతున్న పరిశోధనా ప్రాజెక్టులపై మా విద్యార్థులకు అవగాహన లభిస్తే, అవి మెడికల్ డివైసెస్ అయినా, క్లినికల్ మోడళ్లు అయినా, బయోకెమికల్ పాత్‌వేలు అయినా, తమ క్లినికల్ అనుభవం ఆధారంగా విలువైన అభిప్రాయాలను అందించగలరు. ఈ అభిప్రాయాలు పరిశోధనకు ఉపయోగపడవచ్చు. వాటిని కొనసాగుతున్న ప్రాజెక్టుల్లో సమన్వయం చేయడం ద్వారా సంయుక్త పరిశోధనకు అవకాశాలు ఏర్పడవచ్చు."

## అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్, హైదరాబాద్ గురించి

2012లో స్థాపించబడిన అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (AIMSR), హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ఉన్న అపోలో హెల్త్ సిటీలో ఉంది. ఇది వైద్య విద్య, పరిశోధనలకు సంబంధించిన సంస్థ. ఈ సంస్థ MBBS అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుతో పాటు MD/MS పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోంది. వైద్య పరిజ్ఞానం, క్లినికల్ సామర్థ్యం, నైతిక వైద్య విధానాలు, రోగి కేంద్రిత సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. బోధనా ఆసుపత్రి, డయాగ్నస్టిక్ సదుపాయాలు, పరిశోధనా ప్రయోగశాలలు, క్లినికల్ విభాగాల ద్వారా తరగతి గది బోధనను ప్రాక్టికల్ అభ్యాసంతో అనుసంధానిస్తుంది. ప్రాథమిక వైద్యం, సమాజ ఆధారిత ఆరోగ్య సేవలు, ఆసుపత్రి వైద్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు, ఫ్యాకల్టీ మార్గదర్శకత్వం, పర్యవేక్షణలో క్లినికల్ శిక్షణ అందిస్తుంది.

ఈ సంస్థకు చెందిన బోధనా ఆసుపత్రి ద్వారా అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల మార్గదర్శకత్వంలో వివిధ వైద్య, శస్త్రచికిత్స విభాగాల్లో క్లినికల్ అభ్యాసాన్ని పరిశీలించేందుకు, అందులో పాల్గొనేందుకు విద్యార్థులకు అవకాశాలు లభిస్తాయి. ఔట్‌పేషెంట్ సేవలు, అత్యవసర వైద్యం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, ఆపరేషన్ థియేటర్లు, రేడియాలజీ, డయాగ్నస్టిక్ సేవలు వంటి సదుపాయాలు క్లినికల్ విద్య, రోగుల సంరక్షణకు తోడ్పడతాయి. అపోలో ఆరోగ్య సేవల వ్యవస్థలో భాగంగా, AIMSR ఆరోగ్య సంరక్షణ సేవలు, వైద్య పరిశోధన, సాంకేతికత ఆధారిత వైద్య సేవల్లో అపోలో గ్రూప్ అనుభవాన్ని వినియోగించుకుంటుంది. దీని విద్యా, పరిశోధనా వాతావరణం Artificial Intelligence, బయోమెడికల్ పరిశోధన, ఔషధాల అభివృద్ధి వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలను క్లినికల్ వైద్యంతో అనుసంధానించే విభిన్న రంగాల కార్యక్రమాలకు పునాది కల్పిస్తుంది.

## ఐఐటీ హైదరాబాద్ గురించి

2008లో స్థాపించబడిన IITH, కేవలం 18 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, స్టార్టప్‌ల రంగాల్లో గౌరవప్రదమైన స్థానాన్ని సాధించింది. **National Institutional Ranking Framework (NIRF-2025)**లో ఇంజినీరింగ్ సంస్థల్లో IITH 7వ స్థానంలో ఉంది (ఈ సంవత్సరం ఒక మొదటి తరం IITను అధిగమించింది), అలాగే ఇన్నోవేషన్‌లో 6వ స్థానంలో ఉంది. NIRF ప్రారంభమైనప్పటి నుంచి ఇంజినీరింగ్ సంస్థల్లో టాప్ 10లో తన స్థానాన్ని IITH కొనసాగిస్తోంది. **QS World University Rankings 2027**లో IITH 588వ

స్థానంలో, **QS Asian University Rankings 2026**లో 270వ స్థానంలో ఉంది (ఫ్యాకల్టీకి సైటేషన్లలో ప్రపంచవ్యాప్తంగా 123వ స్థానం). **QS World University Rankings by Subject 2026**లో IITH Engineering & Technology విభాగంలో ప్రపంచ టాప్ 400లోకి ప్రవేశించి 395వ ర్యాంక్ సాధించింది. ఇది 2025లోని 501–550 బ్యాండ్‌తో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. **Stanford/Elsevier Global Top 2% Scientists 2026** జాబితాలో IITHకు చెందిన 17 మంది ఫ్యాకల్టీ సభ్యులు కెరీర్ ఆధారిత జాబితాలో, 23 మంది ఫ్యాకల్టీ సభ్యులు ఒకే సంవత్సరపు పరిశోధన ఆధారిత జాబితాలో చోటు సంపాదించారు. **"Inventing & Innovating in Technology for Humanity"** అనే దృష్టికోణంతో, ఇటీవల స్వీకరించిన సంస్కృత నినాదం **"नवोन्मेषेण देशनिर्माणम्" (ఆవిష్కరణ ద్వారా దేశ నిర్మాణం)** మార్గదర్శకత్వంలో IITH అత్యుత్తమత కోసం నిరంతరం కృషి చేస్తోంది.

**355+** పూర్తి కాల ఫ్యాకల్టీ, **350+** నాన్-టీచింగ్ సిబ్బంది, **6110+** మంది విద్యార్థులతో (PG + PhD విద్యార్థులు సుమారు 60% మంది), IITH బలమైన పరిశోధనా దృష్టిని కలిగి ఉంది. **5980+ R&D** ప్రాజెక్టులు, వీటి విలువ **రూ. 1880+** కోట్లు (2025–26లో రూ. 245+ కోట్ల నిధులతో), **14,340+** ప్రచురణలు, **2,95,540+** సైటేషన్లు, **167 h-index, 850+** పేటెంట్లు, **450+** మంజూరైన పేటెంట్లు (2025లో 250 పేటెంట్లు, అంటే ఆ సంవత్సరంలో దాదాపు ప్రతి పని దినానికి ఒక పేటెంట్), మరియు **300+** స్టార్టప్‌లు (వీటి ద్వారా 1100+ ఉద్యోగాలు, రూ. 1500+ కోట్ల ఆదాయం) IITH పరిశోధనా సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

IITHలో పరిశోధనకు ప్రధాన ప్రాధాన్యతా రంగాలు: తదుపరి తరం టెలికమ్యూనికేషన్స్, అటానమస్ నావిగేషన్, రోబోటిక్స్ & ఇంటెలిజెంట్ సిస్టమ్స్, సెమీకండక్టర్స్ & డివైసెస్, యాడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్ & క్రిటికల్ మినరల్స్, మెటీరియల్స్ క్యారెక్టరైజేషన్, క్యాటలిసిస్, హెల్త్‌కేర్, ఎనర్జీ, సస్టైయినబిలిటీ, క్లైమేట్ చేంజ్, స్మార్ట్ మొబిలిటీ, EV టెక్నాలజీ, క్వాంటం టెక్నాలజీస్, న్యూక్లియర్ ఎనర్జీ, కంప్యూటేషనల్ ఇంజినీరింగ్, డిజైన్, AR/VR, వేస్ట్ మేనేజ్‌మెంట్, రూరల్ డెవలప్‌మెంట్.

---

Follow us on Instagram, LinkedIn, Twitter, Facebook, and YouTube for the latest updates. **To know more, please visit** *https://www.iith.ac.in/* **|| You can view all press releases/notes from IIT Hyderabad at: https://pr.iith.ac.in/press-release || Cell: 8331036099 | Email: pro@iith.ac.in**